నవభూమి
జిల్లా అనుబంధం
26 సెప్టెంబర్,2024 గురువారం | పేజీలు:5
www.epaper.navabhoomi.in

## వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిన ఘనత కూటమి

# ప్రభుత్వానిదే



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 25 (నవభూమి):** ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం నందవరం మండల పరిధిలో ఇబ్రహీంపురం కైరవాడి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ శాశ్వత. త్రాగునీటి పైపులైను నిర్మాణము మరియు ఇంటింటి కొలాయి ఏర్పాటుకు శంకుస్థాపన చేసి ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ బీవీ జయనగేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పౌరుడు గౌరవంగా జీవించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందించి, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం బాటలు వేస్తుందని తెలిపారు. గత వైసీపీ హయాంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం అభివృద్ధి ఏమి జరగలేదని, కూటమి ప్రభుత్వంలో ఇప్పుడు అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. మరోవైపు దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని సూపర్ సిక్స్ పథకాలు అన్నిటిని దశలవారీగా నెరవేర్చి తీరుతామని తెలిపారు. వైసీపీ నాయకులకు రేపటితో ఐదేళ్లు పూర్తవుతుందని సూపర్ సిక్స్ పథకాలు చేయలేదని చెబుతున్నారు.. మన ప్రభుత్వం వచ్చి కేవలం 100 రోజులు మాత్రమే అయింది గుర్తు పెట్టుకొని మాట్లాడాలన్నారు. దశలవారీగా ఒక్కొక్కటి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత మా చంద్రన్న తీసుకుంటారని స్పష్టం చేశారు. వైసిపి ప్రభుత్వంలో ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని ఏం చేశారు చెప్పాలని గత పాలకులను ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో మాజీ సీఎం పెట్టారన్నారు. గతంలో తాను రైతుల కొరకు ఎమ్మిగనూరులో ఆర్డీయస్ ప్రాజెక్టును రెండు వేల కోట్లతో మంజూరు చేయించుకుని వస్తే గత వైసిపి ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరిట నాశనం చేసిందన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటారని, ప్రతి రైతుకు సాగునీరు అందించే బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ధికారులు, ఎంపీడీవో దశరథ రామయ్య, తహసిల్దార్ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, మాధవరావు దేశాయ్, రైస్ మిల్ నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి కాసింవలి, మండల కన్వీనర్ చిన్న రాముడు, గోపాల్, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు దావీదు, ముగతి భార్గవ్ యాదవ్, శంకరమ్మ, ఐటీడీపీ అధ్యక్షులు వీరేషు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



2

## భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు

# పూర్తి చేయండి

- సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- గంధమహొత్సవం ఏర్పాట్లపై అన్నిశాఖల అధికారులతో సమీక్షసమావేశం
- నిర్వహించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**నెల్లూరు, సెప్టెంబర్ 25, (నవభూమి)::** శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ కరీముల్లాషా ఖాదరి 247వ ఉరుసు మహొత్సవ నిర్వహణపై నెల్లూరు ఆర్డీఓ మలోలా, డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్, సీఐ పోతుగుంట సుబ్బారావు, తహసీల్దార్ నాగినేని శ్రీనివాసులు, వక్ఫ్ బోర్డు ప్రతినిధులతో పాటు అన్నిశాఖల అధికారులతో ఆర్డీఓ కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 29,30, అక్టోబర్ 1వ తేదీల్లో మూడు రోజులు పాటు జరిగే ఉరుసుకు దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉరుసు ఉత్సవం వైభవంగా జరిగేలా చూడాలని అని శాఖ అధికారులకు సూచించారు. కసుమూరు చెరువుకు వెంటనే నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా, సీసీ కెమెరాల ఏర్పాటు, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు, వైద్యశిబిరాల నిర్వహణ, లైటింగ్ సౌకర్యం మెరుగుపరచడంతో పాటు భక్తుల సంఖ్యకు అనుగుణంగా బయో టాయ్ లెట్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సౌకర్యాల కల్పనలో ఏ అవాంతరం వచ్చినా తన దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



4

## పెద్ద బొంపల్లిలో కూలిన మట్టిమిద్దె

### ప్రాణాలతో బయట పడ్డ కుటింబికులు



**కోసిగి. సెప్టెంబర్25 (నవభూమి)** కోసిగి మండలం పరిధిలోని పెద్ద బొంపల్లి గ్రామంలో కురిసిన భారీ వర్షాలకు గచ్చు ఇంటి నాగరాజు కు చెందిన మట్టి మిద్దె రాత్రి కూలి పోయింది.ముందుగానే అప్రమత్తమైన కుటింబికులు ప్రాణాలతో బయట పడ్డారు.మంగళవారం రాత్రి కోసిగి మండలంలో 37.2 ఎం ఎం వర్షపాతం సుమారు గంటన్నర పాటు కురిసింది.యధావిధిగా ప్రతి రోజు మాదిరిగానే కుటింబికులు ఇంట్లో నిద్రకు ఉపక్రమించారు. మట్టి మిద్దె కావడంతో కొంత అనుమానం వచ్చి బయటకి వచ్చారు.అంతలోపే ఒక్కసారిగా మట్టిమిద్దె కూలిపోయింది. ముందుగా ప్రమాదం పసిగట్టడంతో పెద్ద ప్రమాదం తప్పింది గ్రామస్తులు తెలిపారు.ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మెల్ హెల్త్ అసిస్టెంట్‌కు గాయాలు



**కోసిగి. సెప్టెంబర్25 (నవభూమి )**కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వందగల్లు సబ్ సెంటర్ కు సంబంధించిన మేల్ హెల్త్ అసిస్టెంట్ కృపానందం స్కూటర్ పై నుండి అదుపు తప్పి కిందపడి బుదవారం నాడు తీవ్ర గాయాల పాలయ్యాడు.ఉదయం మండల పరిధిలోని కందుకూరు గ్రామానికి వెళ్లి 104 హెల్త్ క్యాంప్ విధులు ముగించుకొని కోసిగికి స్కూటర్ పై తిరిగి వస్తుండగా కందుకూరు, కామలదొడ్డి గ్రామాల మధ్య రోడ్డు మలుపు వద్ద స్కూటర్ అదుపు తప్పి కిందపడంతో ఎడమ చెయ్యి విరిగినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న వైద్య సిబ్బంది కోసిగికి తీసుకొని వచ్చి ప్రథమ చికిత్స అనంతరం ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు.

## ఆపరేషన్ బుడమేరు..270 ఎకరాల్లో ఆక్రమణల గుర్తింపు

**మైలవరం, సెప్టెంబర్25(నవభూమి):** విజయవాడలో ఆపరేషన్ బుడమేరును చేపట్టేందుకు అధికారులు ముమ్మరంగా అడుగులు వేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ఆక్రమణల వివరాలు సేకరిస్తున్నారు. ఎ. కొండూరు నుంచి విజయవాడ వరకు 40 గ్రామాల పరిధిలో 2,700 ఎకరాల్లో బుడమేరు ప్రవహి స్తోంది.ఇందులో 270 ఎకరాల మేర ఆక్రమణలకు గురైనట్లు కలెక్టర్ సృజన తెలిపారు. 3వేల గృహాలు,80 నిర్మాణాలను గుర్తించామన్నారు.ఎవరికీ ఇబ్బందులు కలగకుండా ఆపరేషన్ చేపడతామన్నారు.



### భక్తుల మరణం దేవుని దృష్టిలో విలువైనదని

# బోధించిన సైమన్ బాబు





**కావలి నెల్లూరు జిల్లా నవభూమి సెప్టెంబర్:** దేవుని యందు భయభక్తులు గల వారి మరణము చాలా విలువైనదని అటువంటి భక్తితో జీవించిన స్వరాజ్య లక్ష్మి మరణం దేవుని దృష్టిలో విలువైనదని పాస్టర్ సైమన్ బాబు బోధించారు.ప్రభుత్వ ఆరోగ్య శాఖలో హెల్త్ సూపర్ వైజర్ గా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన పెరికల స్వరాజ్య లక్ష్మి ఆకస్మికంగా మరణించారు. ఈ సందర్భంగా డ్రైవర్ పేటలోని వారి నివాసం లో కుమారులు, కూతురు సతీష్, సునీల్ ఆదరణ కూడిక నిర్వహించారు. తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చి కాపరి రెవరెండ్ ఎం సైమన్ బాబు, బ్రదరిన్ సంఘ పాస్టర్ ఆనంద్ పాల్గొని వాక్యాన్ని బోధించి ఆదరణ మాటలు తెలిపారు. అనంతరం యర్రగొండపాలెం నియోజకవర్గం శాసనసభ్యుడు తాటిపర్తి సుధాకర్, మాజీ పిడిసిసి బ్యాంకు చైర్మన్ వెంకయ్య, డాక్టర్ అశోక్,మాజి సర్పంచ్ లు చుక్కా కిరణ్, మాధవరావు,సవలం కోటేశ్వరరావు, లియాఖత్, శీలం రాము, చొప్పర వెంకన్న, టీడిపి నాయకులు సందాని బాషా, బొడ్డు రమేష్, బొడ్డు బాల కోటయ్య, పాత సింగరాయకొండ అనిల్, ఏ ఎస్సై పోలీస్ సిబ్బంది, వైద్యశాఖ వైద్యులు డాక్టర్ బ్రహ్మయ్య, ఏపిడిఎంఓ కిన్నెర దేవకుమార్, ఫార్మా సిస్ట్ లు సిబ్బంది పాల్గొని స్వరాజ్య లక్ష్మి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

# ఇంకెన్నాళ్లీ పాట్లు

**సరుబుజ్జి –నవభూమి:** శ్రీకాకుళం నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాలతోపాటు అంతర్రాష్ట్ర రహదారిగా గుర్తింపు పొందిన అలికాం–బత్తిలి(ఏబీ) రోడ్డు కష్టాలు ఇంకెన్నాళ్లంటూ వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఈ రహదారి గుంతలమయంగా మారి ప్రయాణికులకు నరకాన్ని చూపించింది. ప్రస్తుతం ప్రభుత్వం మారినా.. ఈ రహదారి దుస్థితి మాత్రం మారడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి ఏబీ రోడ్డు 17వ కిలోమీటరు సవలాపురపు జంక్షన్ నుంచి 21వ కిలోమీటరు బొర్రంపేట వరకు చెరువులను తలపించేలా భారీ గుంతలు ఉండడంతో ప్రతిరోజూ వాహనాలు కూరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భారీ వాహనాలు కూడా ఇదే మార్గంలో అధికంగా రాకపోకలు సాగిస్తుండడంతో.. అవి కొన్ని సందర్భాల్లో గుంతల్లో నిలిచి ట్రాఫిక్ అంతరాయం నెలకొంటోంది. ఈ ప్రాంతంలో రహదారి అభివృద్ధి పనులకు గతేడాది నవంబరు 1న అప్పటి స్పీకర్ తమ్మినేని సీతారాం సరుబుజ్జిలి ఎంపీడీవో కార్యాలయం వద్ద శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కానీ ఇప్పటివరకూ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించలేదు. దీంతో ఈ రహదారి మరింత దారుణంగా గుంతలమయంగా మారింది.ఇటీవల సరుబుజ్జిలి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఈ రహదారిలో ఉన్న ఒక కల్వర్టు పూర్తిగా కుంగిపోయింది. దీంతో ప్రధాన రహదారిపై భారీ స్థాయిలో నీరు నిలిచిపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ నుంచే రోడ్లు భవనాలశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మరుసటి రోజే కల్వర్టు ప్రాంతాన్ని యథాతథంగా తయారు చేసిన అధికారులు ఇప్పటివరకు రహదారి పనులను ప్రారంభించలేదు.ప్రస్తుతం సరుబుజ్జిలి పెట్రోల్ బంకు వద్ద ఒక కల్వర్టు పూర్తిగా కుంగిపోయి నీరు ప్రధాన రహదారిపైకి రావడంతో ఆ ప్రాంతమంతా జలమయంగా మారి భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల షలంత్రి గ్రామం వద్ద ఒక కల్వర్టు కుంగిపోయింది. రాకపోకలకు అంతరాయం కలిగితే తక్షణమే ఆర్అండ్‌బీ అధికారులు ఆ కల్వర్టును తొలగించి కొత్తగా పైపులు వేశారు. ప్రస్తుతం కొత్తకోట, తమ్మినాయుడుపేట జంక్షన్ల మధ్య కూడా ఏపీ రహదారిపై ఉన్న కల్వర్టు మధ్యలో కుంగిపోయి భారీ రంధ్రం ఏర్పడడంతో స్థానికులు అక్కడ ఎటువంటి వాహనాలు దిగిపోకుండా ఎర్రజెండాను ఏర్పాటు చేశారు. ఇలా ఎక్కడికక్కడ రహదారులు గోతులమయంగా కావడంతో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అలికాం–బత్తిలి రహదారి పూర్తి అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు.



## 100 రోజుల్లో ఇది మంచి ప్రభుత్వం



**ఎమ్మిగనూరు,సెప్టెంబర్ 25(నవభూమి):** వంద రోజుల్లో ఇది మంచి ప్రభుత్వం ప్రజల చేత అనిపించుకుంటుంది కూటమి ప్రభుత్వమని తెదేపా నాయకులు పెద్ద రాముడు అన్నారు.బీవీ జయ నాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని దేవుల్ల పెద్ద రాముడు చేపట్టారు.నందవరం బూతు నెంబర్ 32.33.లో కార్యక్రమాన్ని చేపట్టి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను తెలియజేశారు. చంద్రన్న పాలనలో రాష్ట్రం అభివృద్ధి సాధించిందన్నారు.గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి నిరంతర కృషి చేస్తున్నారన్నారు. 40 లక్షల రోడ్ల నిర్మాణానికి,తాగునీటి కొరకు జలజీవన్ మిషన్ కార్యక్రమానికి 1 కోటి 15లక్షల రూపాయలకు శ్రీకారం చుట్టారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు సచివాలయం సిబ్బంది, బూత్ కన్వీనర్ భీమశంకర్ గజేంద్ర గిడ్డయ్య గోపి. రాజోలి రామంజి తదితరులు పాల్గొన్నారు.

## శాంత కుమార్‌కి నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



**ఉప్పలగుప్తం (నవభూమి)**ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ పరిధి మాజీ ఎంపీటీసీ పోలిశెట్టి భాస్కరరావు భార్య శాంత కుమారి ఇటీవల మరణించినది ఆ కుటుంబాన్ని బుధవారం టిడిపి నాయకులు గంధం పల్లంరాజు పరామర్శించి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఆనంద్ పోలిశెట్టి నాయుడు , ఆర్డీఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## టౌన్ ప్లానింగ్ రిసోర్స్ ఆఫీసర్ (టిపిఆర్ఓ)గా డబ్బుగుంట బాలకృష్ణ



**నెల్లూరు,సెప్టెంబర్25, (నవభూమి):**:నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ రిసోర్స్ ఆఫీసర్(టిపిఆర్.ఓ)గా డబ్బుగుంట బాలకృష్ణ ను కమిషనర్ సూర్యతేజ నియమించారు.ఈ మేరకు బుధ వారం నియామక ఉత్తర్వులను బాలకృష్ణ అందుకున్నారు. టి.పి.ఆర్.ఓగా డబ్బుగుంట బాలకృష్ణ నియమితులైన సందర్భంగా కమిషనర్ సూర్య తేజను మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందజేశారు.

### పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు

# అరుదైన గౌరవం

- ఎమర్జెన్సీ,ఓపి ఔట్ పేషెంట్ ,ఇన్ పేషెంట్,ల్యాబ్,యాక్సిడెంట్ కేసులు సేవలకు గాను గుర్తింపు
- జాతీయ స్థాయి ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్న సిహెచ్‌సి
- కార్పొరేట్ స్థాయి సేవలకు ప్రత్యేక హొదా

**పర్చూరు,సెప్టెంబర్ 25 (నవభూమి)** పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) అరుదైన గౌరవం లభించింది. ఉత్తమ సేవలందించిన పర్చూరు సిహెచ్ సి జాతీయస్థాయిలో అగ్ర భాగాన నిలిచి ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. ఇటీవల నేషనల్ హెల్త్ సిస్టం రీసెర్చ్ సెంటర్, మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ మరియు ఫ్యామిలి వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా , న్ క్వాస్, ఆధ్వర్యంలో పర్చూరు ప్రభుత్వ వైద్యశాలలో సెప్టెంబర్ 9,10 తేదీలలో రెండు రోజులు పాటు సర్వే నిర్వహించింది.ఈ సర్వేలో పర్చూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 83.47 శాతం స్కోర్ సాధించి జాతీయస్థాయిలో నిలిచింది. బాపట్ల జిల్లాలోని అరుదైన అవకాశాన్ని పర్చూరు సిహెచ్ సి దక్కించుకుంది. ప్రధానంగా ఎమర్జెన్సీ,ఓపి ఔట్ పేషెంట్ ,ఇన్ పేషెంట్,ల్యాబ్, ఫార్మసీ, క్లీన్ అండ్ గ్రీన్, ఆపరేషన్ థియేటర్ సేవలు, యాక్సిడెంట్ కేసులు సేవలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ మరియు కుటుంబాల సంక్షేమ ,న్ క్వాస్ లు ఈ గుర్తింపును అందించింది. అయితే ప్రత్యేక గుర్తింపు సాధించిన పరుచూరి పిహెచ్సికి కేంద్రం ప్రత్యేక నిధిని అందించనుంది.ఎమ్మెల్యే ఏలూరి కృషి. పర్చూరు శాసనసభ్యులుగా 2014లో ఎన్నికైన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేశారు. ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారు. రూపాయలు ఐదు కోట్లతో ఆసుపత్రిలో అన్ని వసతులు అందుబాటులో తీసుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తూ ప్రతినిత్యం వందలాది రోగులకు సేవలందిస్తూ కార్పొరేట్ వైద్యశాలగా గుర్తింపు తెచ్చుకుంది. ప్రధానంగా 5 పడకలు పిహెచ్సిగా ఉన్న పర్చూరు వైద్యశాలను 30 పడకల వైద్యశాలుగా తీర్చిదిద్దారు. ఇద్దరు డాక్టర్లు ఉన్న వైద్యశాలను ఎనిమిది మంది వైద్యులు సేవలు నిర్వహించేలా ప్రత్యేక చొరవ చూపారు. వైద్య బృందానికి ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు జాతీయ స్థాయిలో పర్చూరు పిహెచ్ సి ప్రత్యేక గుర్తింపు గుర్తింపు లభించడం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆసుపత్రి





జాతీయస్థాయిలో హొదా పొందేందుకు విశేష కృషి చేసిన సూపరింటెండెంట్, డాక్టర్ గరికపాటి సిద్ధార్థ ను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అనునిత్యం రోగులకు సేవలు అందించిన పేపర్ల నుంచి వైద్యుల వరకు పేరుపేరునా అభినందనలు తెలిపారు. మరెన్నో విజయాలు సాధించాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

### పండ్లవర్తక సంఘుసభ్యునికి రెండు లక్షల

# పిఎంజేజేబీవై చెక్కు

- సీనియర్ మాజీ కౌన్సిలర్ నేరుసు చింతయ్య గుడివాడ పోస్టల్ శాఖ సుపెరిటెండెంట్ చల్ల అప్పారావు
- అందించిన సంఘ అధ్యక్షుడు గోకరకొండ బలరాం,

**గుడివాడ పట్టాణం సెప్టెంబర్ 25:-** గుడివాడ పండ్ల వర్తక సంఘం సభ్యుడు నైనాల సాయి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన చెక్కును గుడివాడ పోస్టల్ శాఖ అధికారులతో కలిసి గుడివాడ పండ్లవర్తక సంఘ అధ్యక్షుడు గోకరకొండ బలరాం, సీనియర్ మాజీ కౌన్సిలర్ నెరసు చింతయ్య అందజేశారు. ఈ సందర్భంగా చింతయ్య మాట్లాడుతూ పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడిగా ఎంతో ముందు చూపుతో చిరు వ్యాపారులకు తన సొంత ఖర్చులతో బలరామ్ పిఎంజేజేబీవై పాలసీలు చేయించడం మంచి కార్యక్రమం అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా గుడివాడలో బలరాం చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని చింతయ్య కొనియాడారు. కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రయోజనాలను మా పండ్ల వర్తక సభ్యులకు చెరువ అయ్యేలా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా బలరాం అన్నారు. అసంఘటిత కార్మికులు ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా బలరాం సూచించారు. ఈ కార్యక్రమంలో పండ్ల వర్తక సంఘ నాయకులు పెద్ది కిషోర్, పెద్ది రమణ,తపాల శాఖ సూపర్డెంట్ చల్లా అప్పారావు, ఐపీపీబీ మేనేజర్ గణేష్, పోస్ట్మాస్టర్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## దారిలేని కాలనీకి రోడ్డు నిర్మిస్తాం ఎమ్మెల్యే ఆనందరావు హామీ



**అమలాపురం ( నవభూమి రూరల్ )** జనుపెల్ల న్యూ కాలనీ దారిలేని కాలనీ కి రోడ్డు నిర్మించాలని కోరుతూ, మౌలిక సదుపాయాలు కల్పించాలని, బుధవారం ఉదయం, బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు ఆధ్వర్యంలో, కాలనీ ప్రజలందరూ, ఎమ్మెల్యే ఆనందరావు గారిని కలిసి, తాము పడుతున్న కష్టాలను, ఎమ్మెల్యే దిష్టికి తీసుకువెళ్లి మొరపెట్టుకున్నారు,దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ, గత పాలకులు కాలనీకి రోడ్డు వేయడంలో నిర్లక్ష్యం వహించారని, తన హయాములో కచ్చితంగా రోడ్డు నిర్మిస్తామని, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ప్రజలకు హామీ ఇస్తూ, ఆర్డబ్ల్యూఎస్ ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్, అధికారులతో మాట్లాడి, తక్షణం దారిలేని కాలనీకిరోడ్డు రోడ్డు వేయడానికి, కరెంటు,మంచినీళు ,డ్రైనేజీ, లాంటి మౌలిక వసతుల కల్పనకు, అంచనాలు రూపొందించాలని, ఆదేశించారు. దీనిపై కాలనీ ప్రజలు ఎమ్మెల్యే ఆనందరావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మోహన్ బాబు తో పాటు, కాలనీ ప్రజలు, నామగిరి రాజువర్రే రాజు.గుగ్గిళ్ళ కుమార్ కె. గౌతమ్మ భరత్ సత్తి శ్రీధర్, లావణ్య లక్ష్మి కె కుమారి ఎ లక్ష్మి, ఎన్ రాజేశ్వరిపి దుర్గారమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయల సమస్యలు పై డిఎస్పికి వినతి



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 25 (నవభూమి):** మహర్షి వాల్మీకి బోయలు అక్రమ కేసులను ఎత్తివేయాలని ఎమ్మిగనూర్ డిఎస్పి ఉపేంద్ర బాబుకు బోయ వాల్మీకి సంఘం నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.పోలీసు స్టేషన్లలో సీఐ మరియు ఎస్సై లను కలిసి వినతి పత్రం ఇస్తూ వాల్మీకి బోయలపై వున్న అక్రమ కేసులను,రౌడీ షీట్లను, సస్పెక్ట్స్ షీట్లను తీసి వేయాలనీ కోరుతూ ఎమ్మిగనూరు డీఎస్పీ కార్యాలయంలో బుధవారం అక్రమ కేసులు రౌడీ షీట్లను తీయవేయాలనీ కోరడంమైనది.అందుకు డీఎస్పీ స్పందిస్తూ వయస్సు పైబడిన వారిని మరియు ఏ నేరం లేకుండా కేసులో ఇరుక్కుని పోయిన అతి చిన్న వయస్సులో వున్న వారిపై,మరియు మంచి నడవడిక వున్న రౌడీ షీట్లపై విచారణ చేసి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని డీఎస్పీ తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సోమల గూడూరు వాల్మీకి రామానాయుడు జిల్లా కార్యదర్శి ఎన్ రమేష్. ఎమ్మిగనూరు మండల కార్యదర్శి గోవిందు. ఎమ్మిగనూరు మండలం ఉపాధ్యక్షుడు గోరంట్ల. బోయ రమేష్. బోయ ప్రకాష్తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

**మాడుగుల సెప్టెంబర్ 26 నవభూమి** మాడుగుల నియోజక వర్గం దేవరపల్లి మండలం ఎమ్.అలమండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో మాడుగుల నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 100 రోజుల్లో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు తెలియజేసారు.అనంతరం గొడ పత్రికలను అంటించారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టీడీపీ సీనియర్ నాయకుడు పైలా ప్రసాద రావు నియోజక వర్గం జనసేన పార్టీ ఇన్చార్జి రాయపురెడ్డి కృష్ణ కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



### గుడివాడ రూరల్ మండలం బిల్లపాడులో

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

- ◆ కార్యక్రమంలో పాల్గొన్న ::ఎమ్మెల్యే వెనిగండ్ల రాము,ఎన్డీఏ కూటమి నేతలు
- ◆ తమది మంచి ప్రభుత్వమని ప్రజలందరూ ముక్తకంఠంతో చెబుతున్నారు
- ◆ త్వరగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ
- ◆ సమస్యలపై గ్రామస్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే...

















**గుడివాడ రూరల్ సెప్టెంబర్ 25:** ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేయడమే కాక ప్రజలకు మంచి చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని మంచి ప్రభుత్వమని ప్రజలందరూ ముక్తకంఠంతో ఒప్పుకుంటున్నారనీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ రూరల్ మండలం బిల్లపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం బుధవారం సందడి వాతావరణంలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు కూటమి పార్టీల నాయకులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ముందుగా గ్రామంలోని పలు ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే రాము ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సచివాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జరిగిన సభలో గ్రామస్తులతో సమస్యలపై ఎమ్మెల్యే రాము మాట్లాడారు సమస్యల పరిష్కారానికి సభలో పాల్గొన్న అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం 100 రోజుల పాలనలో టిడిపి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు. సభలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గత ఐదేళ్లుగా మికింత ఇచ్చాం అని చెప్పడం తప్ప ప్రజల మంచి కోసం ఏం చేశారో చెప్పలేనీ స్థితిలో గత పాలకులు ఉన్నారని వంద రోజుల్లో ఏం చేసామో ప్రజల ముందుకు వచ్చి ధైర్యంగా చెప్పుకునే స్థితిలో తాము ఉన్నామన్నారు. ప్రజలు చరిత్రను ఎప్పుడు మర్చి పోకూడదనీ అవినీతి మూర?త్వపు వైకాపాకు తిరిగి అవకాశం ఇచ్చే తప్పు చెయ్యకూడదనీ ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థలను గాడిలో పెట్టడమే కాకుండా.... రాష్ట్రంలోని ప్రతి గ్రామం ప్రగతి పథంలోకి వెళ్లేలా కృషి చేస్తున్నారన్నారు.జగన్ మూర?పు పిచ్చి నిర్ణయాలతో ప్రజలందరూ బాధ పడ్డారనీ ప్రస్తుత చంద్రబాబు పాలన పై ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో గుడివాడలో వరదలు వస్తె ఎవ్వరూ పట్టించుకోలేదనీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మన ప్రాంతంలో చరిత్ర చూడని వరదలు వస్తే నాయకులు అధికారులు ప్రజలు అందరూ కూడా ముందుకు వచ్చి బాధిత ప్రజలకు సాయం అందించారని ప్రభుత్వం మారడంతో ప్రజల్లో వచ్చిన చైతన్యానికి ఇదే నిదర్శనమని ఎమ్మెల్యే రాము అన్నారు. చంద్రబాబు ఇచ్చిన ఒక్క పిలుపుతో సిఎంఆర్ఎఫ్ కు 350 కోట్ల పైకు నిధులు వచ్చాయంటే ప్రభుత్వంపై ప్రజలకు ఎంత నమ్మకం ఉందో అర్థం అవుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, తాసిల్దార్ వి. రామకోటేశ్వరరావు, ఎండిఓ ఏవి రమణ, టిడిపి నాయకులు కర్రే వెంకటగిరి, చెవురు జగన్మోహన్ రావు ,వేములపల్లి భవాని,అవ్వారు రాంపండు, మరీదు విజయేంద్ర, మురాల దుర్గయ్య,మసిముక్కుగోవర్ధన్, వంశీ, మార్కురాజు,చిరంజీవి రెడ్డి, రజినీకాంత్, చినబాబు,రంజిత్, కాళిదాసు,సుబ్బారావు,గోపాలకృష్ణ, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# పండిట్ దీన్ దయాళ్ సేవలు మరువలేనివి

## నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో బీజేపీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాళ్



**మాడుగుల సెప్టెంబర్ 26 నవభూమి** ఉపాధ్యాయ 108 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి జిల్లాలోని పలు చోట్ల పండిట్ దీన్ దయాళ్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా దీన్ దయాళ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో దీన్ దయాళ్ సేవలు గుర్తు చేసుకొని , ఆ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి విశాఖ జిల్లా బీజేపీ ఇన్చార్జి పుట్టా గంగయ్య , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మండల సంతోషి సుబ్బ లక్ష్మి , జనసేన నాయకులు రొబ్బా మహేష్ , కూటమి నాయకులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పిస్తున్న అధికారులు,నాయకులు

**మేదరమెట్ల, సెప్టెంబర్ 25 (నవభూమి)** కొరిశపాడు మండలం బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ టి ఐ ప్రాజెక్ట్ సంయుక్తంగా నిర్వహించే మీకు తెలుసా ఐ ఇ సి హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మల కొరకు ఎనిమిది వారాల అవగాహన కార్యక్రమాన్ని మేదరమెట్ల సర్పంచి బొనిగల ఎలిశమ్మ అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక సచివాలయంలో హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనకు సమాజంలో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతలు కలిగి ఉండాలన్నారు. హెల్ప్ టి ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి వి సాగర్ మాట్లాడుతూ సురక్షితమైన లైంగిక విధానాన్ని జీవితంలో ప్రతి ఒక్కరు తెలుసుకునే విధంగా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యకరమైన సమాజాన్ని నేటి తరానికి అందించాలని ప్రతి ఒక్కరికి హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగించాలని అన్నారు. కార్యదర్శి లక్ష్మీకాంత్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కొరకు స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సంస్థలు కృషి చేయాలని మాదకద్రవ్యాల వినియోగం వలనకలుగు నష్టాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మన్నే దుర్గారావు, వార్డ్ మెంబర్ సర్దార్ ఖాన్, పంచాయితీ సిబ్బంది సచివాల సిబ్బంది ఆశ వర్కర్లు హెల్ప్ ఏఎన్ఎం రాధా ఎం ఎన్ డి భార్గవ్ పి ఈ లు నయోమి సువార్త పాల్గొన్నారు






# కూటమి ప్రభుత్వం నిద్రలేపేందుకే నిరసన..డిసిసి అధ్యక్షులు సైదా







**ఒంగోలు, సెప్టెంబర్ 25 (నవభూమి)** కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో జరిగిన వైఫల్యాలపై ఒంగోలులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల నేతృత్వంలో తాళి బజవ్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా షేక్ సైదాపాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అంటూ నమ్మించి నట్టేట ముంచారని సైదా విమర్శించారు. వెంటనే మేనిఫెస్టోలో ఉన్న హామీలన్నీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేస్తే చూస్తూ ఊరుకోమని సైదా ఘాటుగా విమర్శించారు. ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు చరిత్రలో కనబడకుండా పోయాయని ఆయన విమర్శించారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోతే తమ అధినేత వైయస్ షర్మిల నేతృత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని సైదా విమర్శించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తరలివచ్చారు.

# మాజీ మంత్రి బాలినేని ఫ్లెక్సీ చించివేత

**కొరిశపాడు, సెప్టెంబర్ 25 (నవభూమి)** జాతీయ రహదారి వద్ద ఒంగోలుకు చెందిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి జనసేనలో చేరుతున్న సందర్భంగా ఆ పార్టీకి చెందినవారు బాలినేని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసివున్న ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అయితే ఆ ఫ్లెక్సీ బుధవారం చినిగి ఉండటం రాజకీయంగా కలకలం రేపింది. ఒంగోలులో ఇదే తరహా సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీ చింపారా, ఏం జరిగింది అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.



# స్వామి వారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారు..జనసేన నాయకులు



**అద్దంకి, సెప్టెంబర్ 25 (నవభూమి)** అద్దంకి పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తిరుమలలో లడ్డు కల్తీపై జనసేన నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పల్లపోతు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ దేశంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన తిరుపతిలో స్వామివారి లడ్డులో జంతువుల కొవ్వు కలపటం దుర్మార్గపు చర్య అని అన్నారు. ఇది ముమ్మాటికి సనాతన ధర్మాన్ని కనుమరుగు చేసేందుకు జరిగిన కుట్రనేనని పూర్ణచంద్రరావు మండిపడ్డారు. తమ పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలలో పలు పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యదర్శి చల్లా కృష్ణ, జిల్లా ప్రోగ్రాం కమిటీ నెంబర్ చెవుల వెంకట్రావు, కొరిశపాడు, సంతమాగులూరు మండల పార్టీ అధ్యక్షులు కొట్టే నరసింహారావు, గాదే రామాంజనేయులు, తోట కృష్ణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమ పథకాల అమలుపై టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఖలీలుద్దీన్ హర్షం



**గుంటూరు, సెప్టెంబర్ 25 ( నవభూమి)** మైనారిటీ సంక్షేమ పథకాలు తిరిగి అందించేందుకు తగిన ఆదేశాలు జారీ చేయడం హర్షనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ అన్నారు. బుధవారం ఉదయం ఆయన పొత్తూరివారి తోటలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హాజ్ హౌస్ లా ఏర్పాటుతోపాటు మైనారిటీ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ముస్లిం మైనారిటీ పక్షపాతిగా చంద్రబాబు నాయుడు నిలిచారని అన్నారు. ఇమామ్లకు 10000 మరియు మోసంలకు 5000 గౌరవ వేతనం వక్ఫ్ భూముల అభివృద్ధి భూముల అన్యాక్రాంతం కాకుండా చూసేందుకు చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు ముస్లింలలో ఎంతో హర్షం వ్యక్తం అవుతుందని అన్నారు. ముఖ్యంగా హజ్ యాత్ర కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయం ముస్లింలకు గణనీయంగా ప్రయోజనం వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని దీనిలో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముస్లిం మైనారిటీలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వలపన్ని పట్టుకున్నారు

**పార్వతీపురం –నవభూమి:** మాయమా టలు చెప్పి మేనత్తను మోసం చేసి బంగారా న్ని దోచుకున్న వ్యక్తిని పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధిం చిన వివరాలను ఏఎస్పీ అంకిత సురానా మం గళవారం సాయంత్రం తన కార్యాలయంలో వెల్లడించారు. ఆమె తెలి పిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామానికి చెందిన కంది మణిమ్మ ఇంటికి రాజమండ్రికి చెందిన ఆమె మేనల్లుడు కె.లక్ష్మణరావు జూలై 26వ తేదీన వచ్చాడు. మణిమ్మ కుమార్తెకు వివాహం కుదుర్చుతానని మాయమాటలు చెప్పాడు.